# అత్తగారా...! మజాకా...!

శిష్ట్లా లలిత



పెళ్ళివారిల్లు కోలాహలంగా ఉంది. పెళ్ళైన మర్నాడే బంధువులు స్నేహి తులు రైళ్ళెక్కేశారు.

ఇంక మిగిలినవారు పెళ్ళి కొడుకు దగ్గర బంధువులు, అతని కుటుంబ సభ్యులు, పెళ్ళి కూతురి తాలూకా దగ్గర బంధువులు మాత్రమే ఉన్నారు. ఉన్న ఆ కాస్త మంది తెగ హడావిడి పడిపోతున్నారు. పిల్ల తండ్రి పరంధామయ్య రమణారెడ్డి లెవల్లో ఒకటే వంకర్లు తిరుగు తున్నాడు. చేతులు నులుము కుంటున్నాడు. పెళ్ళి కూతురు తల్లి సూర్యకాంతం పర్సనాలిటితో ఆపసోపాలు పడుతోంది. మధ్య మధ్య మెటికలు విరుస్తు కొత్త అల్లుణ్ణి తిట్టిపోస్తోంది.

కొత్త పెళ్ళి కూతురు, హరిణి బిత్తర చూపులు చూస్తూ, కదిలిస్తే కన్నీరు కార్చేట్టు ఉంది.

పరంధామయ్యగారు తన వయస్సు, హోదా కూడా మరిచి, కృష్ణుడి సాయం కోరి వచ్చిన అర్జు నుడు ఆయన పాన్పు దగ్గర వీక్షిస్తున్నట్టు, అల్లుడి పాదాల వైపు, మంచం దగ్గరగా కూర్చున్నాడు.

బంధువులంతా నోళ్ళు నొక్కుకుంటున్నారు. మనస్సులో మాత్రం లైవ్ టెలికాస్ట్ చూస్తున్నట్టు ఆనందపడుతున్నారు.

ఇంత హంగామాకి కారణం కొత్త అల్లుడు విరించి, అలకపాన్పు ఎక్కడమే.

అంత మంది తన అలకకి రెస్పాన్స్ ఇచ్చేసరికి విరించి ఇగో సాటిస్‌ఫై అయింది.


శేషతల్పం మీద శయనించిన విష్ణుమూర్తిలా ఫోజు పెట్టి మరి పడుకున్నాడు విరించి.

మావగారు మరీ మరీ బ్రతిమాలేసరికి నోరు విప్పాడు ఆ కొత్త అల్లుడు.

"నేను ఇల్లరికం వస్తాను. కాదంటే ఇప్పుడే నా దోవ నేను చూసుకుంటాను" తాపీగా చెప్పాడు విరించి.

"ఆఁ" అని నోరు తెరిచాడు పరంధామయ్య. అత్తగారైన రమణమ్మ కళ్ళు చింతనిప్పులే అయ్యాయి. విరించి తల్లితండ్రులకీ తల కొట్టేసినట్లై యింది. కొడుకు ఇలాటి కోరిక కోరతాడనుకోలేదు వాళ్ళు కూడా.

## దిక్కు తోచనిస్థితి



ఇ.వి.వి. పుణ్యమా అంటూ 'ఐరెన్‌లెగ్'గా పరిశ్రమలో ప్రవేశించి హాస్య నటుడిగా మంచి మంచి అవకాశాలు సంపాదించి ఒక ఇంటి వాడైన 'శాస్త్రి' ఆమధ్య అసందర్భపు మాటలు ఎక్కువై అయిన వాళ్ళకి దూరమై ఇప్పుడు పేరును నిజంగానే సార్థకం చేసుకున్నాడు. భారీ కాయం. అధిక వ్యయం అందీ అందని జీవితం ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో వున్నాను సారూ! పోనీ నాలుగు చోట్ల మంత్రాలు చెప్పుకునైనా బతికేద్దామంటే శుభకార్యాల దగ్గరికి నేను రాకూడదని నిషేధించారు. ఏం చేయాలో తోచడం లేదు అంటున్నాడు ఐరెన్‌లెగ్. - సాయిరాం

ఇంట్లో ఉన్న బంధువర్గం, అపుడే తాడో, పేడో తేలుతుందని, చంకలు కొట్టుకుని, మరీ తమాషా చూస్తున్నారు.

మరి హ్యూమన్ సైకాలజీ అంతే, ఎదుటివాడు కష్టాలు పడితే ఆనందం.

సవ్యంగా ఓ కార్యం చేస్తే చూసి ఏడ్చేవాడే ప్రతి ఒక్కడునూ.

అల్లుడి కోరికకి హతాశుడయ్యాడు పరంధామయ్య. మరి ఆయన మధ్య తరగతి కుటుంబీకుడు. ఇంకా ఇద్దరాడ పిల్లల పెళ్ళిళ్ళు చేయాలి, చదివించాలి.

ఏదో సాంప్రదాయమైన కుటుంబం, అల్లుడికి గవర్నమెంటు ఉద్యోగం, పైగా తన కూతురికి మరీ మరీ నచ్చడంతో సంబంధం ఖాయం చేసుకున్నాడు పాపం.

ఇపుడు అల్లుడి కోరిన గొంతెమ్మ కోరిక తీర్చకపోతే పెళ్ళైన మర్నాడే, విడాకులు ఇచ్చినట్టు అవుతుంది. హరిణి బ్రతుకు బుగ్గిపాలవుతుంది.

అన్నీ ఆలోచించుకుని, "దున్నపోతులా బ్రతికే వాడికి సిగ్గేంటి?" అని మనస్సులో అనుకుని, పరంధామయ్య 'ఓ.కే.' చేశాడు. రమణమ్మ మాత్రం తనవి తీరా, అష్టోత్ర శతనామావళి చదివింది.

మామగారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసరికి, అలకపాన్పు ఆమడ దూరం బలంగా నెట్టి, వి.ఐ.పి ఫోజు పెట్టి, బీత హరిణిలా మారిన భార్య చేతిని చంకలో పెట్టుకుని, లెఫ్ట్ రైట్ కొట్టుకుంటూ, షికార్‌కి చెక్కేశాడు సదరు ఇల్లరికపుటల్లుడు విరించి.

"ఏమోయ్, కాఫీ" లేస్తూనే ఓ పొలికేక వేశాడు విరించి.

"వస్తున్నాను" అంటూ తల్లి దగ్గరికి వెళ్ళి "అమ్మా, మా ఆయనకి కాఫీ" అడిగింది హరిణి.

రమణమ్మకి విసుగ్గా ఉన్నా పిల్ల బాధపడ్తుందని "ఇదిగో తీసుకెళ్ళు" కాఫీ కప్పులో పోసిచ్చిందావిడ.

అక్క అవస్థ హరిత, హర్షిత గమనిస్తూనే ఉన్నారు.

"పాపం అక్క, బావగారితో ఎలా వేగుతుంది? తను మాత్రం చస్తే ఇలాటి కాండిడేట్‌ని నెట్టి అవతల పారెయ్యాల్సిందే" అని తీర్మానించుకున్నారు.

★ ★ ★

కాఫీ కప్పుతో గదిలోకి వచ్చిన హరిణిని ఎగాదిగా చూశాడు విరించి.

"అబ్బా! ఎంతందంగా ఉన్నావోయ్. రా ఇలా వచ్చి కూర్చో" పిలిచాడు.

హరిణి చేతిలో కాఫీ కప్పు లాక్కునంతపని చేశాడు.

ఒక్కసారి కాఫీ చప్పరించి "అమోఘం, అద్భుతం, మీ అమ్మచేతి కాఫీ రుచే రుచి" పొగిడేశాడు.

పిచ్చి హరిణి పొంగిపోయింది.

"ఇవాళ వంట ఏంటోయ్" భార్య భుజాల చుట్టు చేతులు వేసి దగ్గరకు తీసుకుంటూ అడిగాడు.

కొత్త దంపతులు, క్రొత్త మోజు, భర్త కౌగిలి మురిపెంగా ఉన్నా, చిన్న ఇల్లు, అంతా అటు, ఇటూ తిరుగుతూంటారు. చూస్తే బావుండదని ఆమె భయం.

భర్తకు దూరంగా జరుగుతూ "బెండకాయ వేపుడు, తోట కూర పులుసు, బీరకాయ పచ్చడి" చెప్పింది హరిణి.

ఆ పేర్లు వినగానే, ఆముదం తాగినవాడిలా మొహం పెట్టాడు విరించి.

"ఛీ, ఛీ ఇది వంటలా? అల్లుడికి ఇలాగా తిండి పెట్టేది? నే చెప్పింది చేయమను" అంటూ ఓ ఐటమ్ లిస్ట్ ఏకరువు పెట్టాడు భార్యకి.

పతియే ప్రత్యక్షదైవం అనుకునే హరిణి, భర్త చెప్పినవన్నీ తల్లికి చెప్పింది.

అంతా విన్న రమణమ్మ మీ ఆయనకి కుడితి చారు, తవుడు తడకా, పచ్చగడ్డి పచ్చడి, ఇలాటివి బెస్ట్ మీల్స్" అంది కసిగా.

హరిణి బాధగా తల్లి వంక చూసింది.

★ ★ ★

"అబ్బ, మీ వంట అద్భుతం, అత్తగారూ...!" ఆబగా అన్నం తింటూ అన్నాడు విరించి.

హరిణి ప్రేమగా భర్త వంక చూసింది.

"ఊరికే వచ్చినవన్నీ అద్భుతంగానే ఉంటాయి" మనస్సులో గొణుక్కుంది రమణమ్మ.

అన్నం తింటూ వేళ్ళు నాక్కుకుంటూ, సాంబారు చప్పుడు చేస్తూ జుర్రుకుంటున్న బావగారిని చూస్తే హరితకి, హర్షితకి గొడగేదే గుర్తొచ్చింది.

"ఫ్రీగా వస్తే ఫినాయిల్ తాగే రకం" ఇద్దరూ మనస్సులో గొణుక్కున్నారు.

★ ★ ★

వారం రోజులుగా ఇల్లు కదలని విరించిని అడిగాడు పరంధామయ్యగారు "ఏంవోయ్....! అల్లుడు.... ఇంకా ఎన్నాళ్ళు సెలవు పెట్టావు....?"

"నేను ఉద్యోగం మానేసాను. ఇంట్లోనే హాయిగా ఉంది" తాపీగా చెప్పాడు విరించి.

నెత్తిమీద సుత్తి పెట్టి ఫడేమని కొట్టినట్టనిపించాయి ఆ మాటలు పరంధామయ్యకు. ఆయనకు నోటమాట రాలేదు.

అపుడే కాఫీ కప్పుతో వచ్చిన రమణమ్మకి, ఆ వేడి వేడి కాఫీ, అల్లుడి మొగం మీద పోయాలనిపించింది.

పళ్ళు పటపటా కొరుకుతూ, చూపుల్లోనే నిప్పులు కురిపించిందావిడ.

మామగారికి ఇస్తున్న కాఫీ కప్పును, లటుక్కున తనందుకున్నాడు విరించి.

"లేకి బుద్ధులు, కక్కుర్తి వేషాలు" విసుక్కుంది రమణమ్మ.

"అత్తగారు చేత్తో ఏం చేసినా అమృతం, మావగారు మీరు అదృష్టవంతులు" కళ్ళు మూసుకుని తన్మయత్వంగా చెప్పాడు.

అతని వాలకం చూసి హరితకి, హర్షితకి, అతని ముక్కుమీద చింతకాయ పచ్చడి లెవల్లో, ఓ పంచ్ ఇవ్వాలనిపించింది.

హారిణికి ఎంతో గిల్టీగా ఉంది. తనిష్టపడి చేసుకున్నందుకు ఇంటిల్లిపాదిని, తన భర్త ఇబ్బంది పెట్టి, చులకన అయిపోతున్నాడనిపించింది.

అప్పటికీ, మంచం మీద మంచి మూడ్‌లో ఉన్నపుడు నచ్చచెప్ప చూసింది. అంతా విని నాలుక చప్పరించేశాడు. "దున్నపోతు మీద వర్షం కురిసినట్టు, ఏం పట్టదీయనకు" అని హరిణి విసుక్కుంది.

★ ★ ★

అల్లుడి బాధ వదుల్చుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేశాడు పరంధామయ్య.

తన స్నేహితుల ద్వారా చెప్పించాడు. వాళ్ళ తల్లితండ్రులు వచ్చి, ఇల్లరికం ఎంత హీనమో వివరించినా, ఎవ్వరి మాటను పట్టించుకోలేదు విరించి. టైమ్ ప్రకారం తినటం పడుకోవడం అలవాటైపోయిందతనికి.

నెలరోజుల్లో దిబ్బరొట్టెలా తయారైన మొగుణ్ణి చూసి హరిణికి ఇబ్బంది అనిపించింది, అన్ని విధాలా.

తనకి సంపాదన లేదు. అయినా మామగారు, వాళ్ళ సంతోషాలకి షికార్లకి డబ్బివ్వాలి. తండ్రి అవస్థ, మరీ బాధపెట్టింది హరిణికి.

కట్నం తీసుకోనంటే, ఆదర్శ భావాలు గల వ్యక్తి అనుకుంది. కానీ జీవితాంతం ఒక పారాసైట్‌లా మామగారి మీదపడి తింటాడను కోలేదామె.

అలకపాన్పు ఎక్కి అతను ఏ స్కూటరో అడుగుతాడనుకుంది కానీ, అర్థం లేని కోరిక కోరతాడనుకోలేదు.

"ఎలాగైనా మొగుణ్ణి మార్చాలి. లేకపోతే మెంటల్‌గా, ఫిజికల్‌గా కూడా భర్త హద్దులు దాటిపోవచ్చు.

ఇలా ఆలోచిస్తూ కూర్చున్న హరిణికి దభీమన్న శబ్దంతో పాటు "అమ్మా..." అన్న గావుకేక వినిపించింది.

ఆ గొంతు భర్తదిగా గుర్తించింది.

అంతకు ముందే విరించి బాత్రూంలోకి స్నానం చేయడానికి వెళ్ళాడు.

హరిణి కంగారుగా బాత్రుంలోకి పరుగెట్టింది.

అక్కడ అస్తవ్యస్తంగా తుండు గుడ్డ చుట్టుకుని, అయోమయంగా పడి ఉన్నాడు విరించి.

అతని నుదిటికి పంపు రాడ్ కొట్టుకుని, పౌంటెన్‌లా రక్తం ఎగ చిమ్ముతోంది.

ఆ పరిస్థితిలో భర్తను చూసి హరిణి అక్కడే స్పృహ తప్పింది.

★ ★ ★

హరిణి కళ్ళు తెరిచేసరికి, కుటుంబ సభ్యులందరు ఆత్రంగా తన వంకే చూడ్డం కనిపించింది.

"ఏం జరిగింది. మా ఆయన ఎలా ఉన్నారు....?" కంగారుగా అడిగింది.

"ఆయనకి ప్రమాదం ఏం లేదు. కాస్త రక్తం పోయింది. అందుకే స్పృహలో లేడు" అన్నాడు తండ్రి.

"మరెట్లా, ఆయన గ్రూప్ రక్తం దొరికిందా...?" ఆత్రంగా అడిగింది హరిణి.

"అదే డాక్టర్లు వెతుకుతున్నారు, డోనరు కోసం మీ ఆయనది స్పెషల్ గ్రూప్ కదా" అంది హరిత వ్యంగ్యంగా.

"నా బ్లెడ్ గ్రూప్ సరిపోతుందేమో.... కాస్త చూడండి డాక్టర్" అపుడే అటుగా వస్తున్న డాక్టర్‌కి చెప్పింది హరిణి.

"మీరసలే నీరసంగా ఉన్నారు. మేం ట్రై చేస్తాం రండి" అన్నాడు డాక్టర్. హరిణి తల్లి కోసం చుట్టూ చూసింది. అక్కడ ఆవిడ కనిపించలేదు.

నీరసంగా కళ్ళు మూసుకుంది హరిణి.

★ ★ ★

విరించికి మత్తుగా ఉంది. తలంతా దిమ్ముగా, సూదులతో పొడుస్తున్నట్టుగా ఉంది. బాండేజ్ బరువుగా అన్పిస్తోంది. కళ్ళు తెరవాలన్నా సాధ్యం కావటం లేదు.

మంచం ప్రక్కగా అత్తగారి మాటలు, అక్కడ పనిచేసే నర్సు మాటలు లీలగా విన్పిస్తున్నాయి.

"మీ అల్లుడి బ్లెడ్ గ్రూప్ దొరకలేదు మేడమ్. వారి వైపు బంధువలను పిలిపించండి" చెప్పింది నర్సు.

"అందరూ వచ్చారు. ఎవరివీ సూటవలేదు" చెప్పిం దావిడ.

"అయ్యో అంత మందిలో ఒక్కరదీ సూటవ లేదా...?" ఆశ్చర్యపోయిందా నర్సు.

"మరి తేరగా కూర్చుని, ఆంబోతులా తింటే అంతే మరి. కష్టపడి సంపాదించాలన్న ఇంగిత జ్ఞానం లేదు. మగవాని స్త్రోమత తెలిసీ, దున్నపోతులా ఇంటిని పడి మేస్తే అంతే" కసిగా అందావిడ.

అల్లుడి గురించి ఆవిడన్నమాటలకు నర్స్ నోరు తెరిచింది, ఆశ్చర్యంగా అయినా రోగిని రక్షించటం తన ధర్మం కనుక "ఇపుడు ఏం చేద్దాం.....! ఇతను కోమాలోకి వెళ్ళిపోతే, మీ అమ్మాయి గతేంటి" అంది.

రమణమ్మ మనస్సు ఒక ఇంచ్ కూడా కరగలేదు. నిముష నిముషానికి అల్లుడి మీద, పెట్రోల్ ధర పెరిగినట్టు కోపం పెరిగిపోతోంది. అందుకే.....

"ఎక్కడైనా ఆంబోతు రక్తం దొరికితే, ఎక్కిం చండి" కోపంగా అంది. నర్సు గుడ్లు తేలేసిందా మాటలకు.

సబ్‌కాన్షస్‌లో ఉన్న విరించికి అత్తగారి మాటలు స్పష్టంగానే వినిపించాయి. మొదట్నించి ఆ ఇంట్లో తనకి ఆవిడ విలన్‌లాగే కనిపించింది. ఆవిడన్నంత పని చేయగలదని "హరిణీ, మనం వేరే వెళ్ళి ఉందాం" అంటూ... ఓపిక లేకపోయినా సన్నగా మూలగటం మొదలెట్టాడు విరించి.

విరించి మాటలు విన్న నర్సు, డాక్టరుకి రిపోర్టు చేయటానికి, హరిణీ దగ్గరకు రమణమ్మ పరుగు తీశారు. మరి అత్తగారా....! మజాకా.....! ❃

## వేట



'ప్రేమంటే ఇదేరా' చిత్రంలో వెంకటేష్‌తో... రాకుమారుడు చిత్రంలో మహేష్‌బాబుతోనూ హీరోయిన్‌గా నటించి రెండు చిత్రాలను సూపర్ హిట్ చిత్రాల ఖాతాలోకి జమ చేసుకున్న ప్రతిజింతా కాశ్మీరీ అమ్మాయి. ఎందుకనో తెలుగు ప్రేక్షకులకు దూరమయ్యింది.

రెండో చిత్రానికి నలభై లక్షలు డిమాండ్ చేయడం ఓ కారణం అయితే... సెట్‌లో హీరోయినిజం ప్రదర్శించడం రెండో కారణం అంటున్నారు. మళ్ళీ తెలుగులో వేట మొదలు పెట్టింది ప్రొడ్యూసర్లని ఫోన్లో పలకరిస్తూ... చూద్దాం.... ఆల్‌ది బెస్ట్ ప్రీతి!

**సాయిరాం**